ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ) 600 అసిస్టెంట్ మేనేజర్ గ్రేడ్ ఏ (ప్రొబేషనరీ ఆఫీసర్) ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. డిగ్రీ అర్హతతో దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష, ఇంటర్వ్యూలతో నియామకాలు ఉంటాయి. ఎంపికైనవారు ఏడాది వ్యవధితో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ (పీజీడీబీఎఫ్) కోర్సు పూర్తిచేయాలి. అందులో విజయవంతమైనవారిని విధుల్లోకి తీసుకుంటారు. కోర్సులో ప్రతి నెలా స్టైపెండ్ అందుతుంది. ఉద్యోగంలో ఏడాదికి రూ.6.5 లక్షల వేతనం చెల్లిస్తారు.

కోర్సు.. ఆపై కొలువు!



బ్యాంకు పీవో ఉద్యోగాలు ఎక్కువ శాతం ఐబీపీఎస్ ద్వారానే భర్తీ అవుతాయి. అయితే బ్యాంకుల్లో కొన్ని ప్రత్యేక సేవలు అందించడానికి సాధారణ గ్రాడ్యుయేట్ల ప్రావీణ్యం సరిపోదు. వీటి కోసం అప్పుడప్పుడూ ఏడాది కోర్సుతో కూడిన కొలువులకు బ్యాంకులు విడిగా ప్రకటనలు విడుదల చేస్తుంటాయి. తాజా గ్రాడ్యుయేట్లు, తక్కువ వయసు ఉన్నవారు ఈ విధానంలో చేరడానికి ప్రాధాన్యమివ్వవచ్చు. ఇలా అవకాశం వచ్చినవారు పీజీ డిప్లొమా తర్వాత ఉద్యోగం చేస్తూనే మరో ఏడాది కోర్సు ఆన్‌లైన్‌లో పూర్తిచేసి, ఎంబీఏ పట్టా అందుకునే అవకాశమూ ఉంది. నియామకానికి ముందుగా పరీక్ష నిర్వహిస్తారు. అందులో అర్హులకు ఇంటర్వ్యూలు ఉంటాయి. ఈ రెండింటి ప్రతిభతో కోర్సులోకి తీసుకుంటారు.

ఆన్‌లైన్ పరీక్ష

మొత్తం 200 ప్రశ్నలు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున వీటికి 200 మార్కులు. పరీక్ష వ్యవధి 2 గంటలు. తప్పు సమాధానానికి పావు మార్కు తగ్గిస్తారు. లాజికల్ రీజనింగ్, డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రెటేషన్‌లో 60, ఇంగ్లిష్ లాంగ్వేజ్‌లో 40, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లో 40, జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ విభాగంలో 60 ప్రశ్నలు చొప్పున వస్తాయి. వీటిని ఆబ్జెక్టివ్ తరహాలోనే అడుగుతారు. ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ప్రశ్నలుంటాయి. సెక్షన్ల వారీ సమయ నిబంధన లేదు.

ఇంటర్వ్యూ, తుది ఎంపిక

ఆన్‌లైన్ పరీక్షలో సెక్షన్లవారీ, మొత్తం మీద కనీస మార్కులు పొందాలి. ఇలా అర్హులైనవారి జాబితా నుంచి మెరిట్, రిజర్వేషన్ ప్రకారం విభాగాలవారీ ఒక్కో ఖాళీకి కొంతమందిని చొప్పున ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. ఈ సంఖ్యను ఐడీబీఐ నిర్ణయిస్తుంది. ఇంటర్వ్యూకి వంద మార్కులు. ఇందులో 50 మార్కులు పొందడం తప్పనిసరి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, దివ్యాంగులకు 45 మార్కులు రావాలి. ఇలా అర్హత మార్కులు పొందితేనే తుది ఎంపికకు పరిగణనలోకి తీసుకుంటారు. పరీక్షలో సాధించిన స్కోరులో 3/4 వంతు, ఇంటర్వ్యూ స్కోరులో 1/4 వంతు కలిపి జాబితా రూపొందించి, విభాగాల వారీ మెరిట్ ప్రకారం కోర్సులోకి తీసుకుంటారు.

కోర్సులో ఇలా..

మణిపాల్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్, బెంగళూరులో పీజీ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ (పీజీడీబీఎఫ్) కోర్సు పూర్తిచేయాలి. ఏడాది కోర్సులో.. 6 నెలల తరగతి గది శిక్షణ, 2 నెలలు ఇంటర్న్‌షిప్, 4 నెలలు ఆన్ జాబ్ ట్రైనింగ్ ఉంటాయి. చదువు, వసతి, భోజనం అన్నీ కలిపి మొత్తం ఫీజు రూ.3 లక్షలు. దీనికి జీఎస్‌టీ అదనం. అవసరమైన అభ్యర్థులకు ఐడీబీఐ రుణం మంజూరు చేస్తుంది. విధుల్లో చేరిన తర్వాత నెలసరి వాయిదాల్లో చెల్లించుకోవచ్చు. మూడేళ్ల సర్వీస్ పూర్తిచేసుకుని, విధుల్లో కొనసాగితే అప్పటి నుంచి వరుసగా ఐదేళ్లపాటు సమాన మొత్తంలో (రూ.60 వేలు చొప్పున) ఫీజు వెనక్కి ఇచ్చేస్తారు. ఉద్యోగంలో చేరినవారు మూడేళ్లపాటు కొనసాగడం తప్పనిసరి. ఇందుకోసం ఒప్పంద పత్రాన్ని సమర్పించాలి. ఈ వ్యవధిలోపు వైదొలిగితే రూ.2 లక్షలతోపాటు, రుణం తీసుకుంటే అప్పటికి చెల్లించాల్సిన కోర్సు ఫీజు మొత్తాన్ని వడ్డీతో కలిపి వసూలు చేస్తారు.

స్టైపెండ్, వేతనం

కోర్సులో ప్రతి నెలా రూ.5000 చొప్పున మొదటి 6 మాసాలు చెల్లిస్తారు. ఆ తర్వాత నెలకు రూ.15,000 చొప్పున ఇంటర్న్‌షిప్‌లో రెండు నెలలు ఇస్తారు. చివరి నాలుగు నెలలు బ్యాంకులో వృత్తిగత శిక్షణ ఉంటుంది. విజయవంతంగా కోర్సు పూర్తిచేసుకున్నవారికి పీజీ డిప్లొమా బ్యాంకింగ్ డిగ్రీ ప్రదానం చేసి, అసిస్టెంట్ మేనేజర్ గ్రేడ్ ఓ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఈ సమయంలో వీరికి ఏడాదికి రూ.6.5 లక్షల వేతనం అందుతుంది. దీంతో పాటు అలవెన్సులూ దక్కుతాయి. మూడేళ్ల తర్వాత వీరికి గ్రేడ్ ఏ అధికారిగా అవకాశమిస్తారు.

ప్రశ్నలు ఏ అంశాల్లో?

లాజికల్ రీజనింగ్, డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రెటేషన్: నాన్ వెర్బల్ సిరీస్, అనాలజీ, కోడింగ్-డీకోడింగ్, ఆడ్‌మన్ అవుట్, క్లాక్, క్యాలెండర్, రక్త సంబంధాలు, దిక్కులు, క్యూబ్స్, డైస్, వెన్ చిత్రాలు, కౌంటింగ్ ఫిగర్స్, పజిల్స్, సిలాజిజమ్, ర్యాంకింగ్, సీక్వెన్స్, సింబాలిక్ ఆపరేషన్స్, నంబర్ ఎనాలజీ, ఫిగర్ ఎనాలజీ, వెన్ డయాగ్రమ్స్, నంబర్ క్లాసిఫికేషన్, సిరీస్, వర్డ్ బిల్డింగ్... తదితర విభాగాల్లో ప్రశ్నలు వస్తాయి. ఎక్కువ ప్రశ్నలు తర్కంతో ముడిపడి ఉంటాయి. వీటికి సమాధానం గుర్తించాలంటే గణితంలోని ప్రాథమికాంశాలపై అవగాహన ఉండాలి. వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధించాలి.

జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్: బ్యాంకులు, ఆర్థిక వ్యవహారాలకు ఎక్కువ ప్రాధాన్యం. అందువల్ల.. ఆర్‌బీఐ, బ్యాంక్ పదజాలం, బీమా, రెపో, రివర్స్ రెపో, వడ్డీరేట్లు, బ్యాంకుల కార్యకలాపాలు, బ్యాంకుల విలీనం, తాజా ఆర్థిక నిర్ణయాలు, బ్యాంకులు-ప్రధాన కార్యాలయాలు-అధిపతులు.. ఇవన్నీ తెలుసుకోవాలి. జనరల్ అవేర్‌నెస్‌లో భాగంగా రోజువారీ సంఘటనలే (వర్తమాన వ్యవహారాలు) ప్రశ్నలుగా వస్తాయి. దేశ చరిత్ర, సంస్కృతి, భూగోళం, పాలిటీ, సైన్స్‌లో ప్రాథమిక అవగాహనను పరిశీలిస్తారు. నియామకాలు, అవార్డులు, విజేతలు, ఎన్నికలు, పుస్తకాలు-రచయితలు, ప్రముఖుల పర్యటనలు, మరణాలు..ఈ అంశాలకు ప్రాధాన్యమివ్వాలి. ఎకనామిక్స్‌లో ప్రాథమికాంశాలు చదువుతూ, ఆర్థిక ఒప్పందాలపై అవగాహన పెంచుకోవాలి.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్: శాతాలు, నిష్పత్తి-అనుపాతం, లాభ-నష్టాలు, చక్రవడ్డీ, బారువడ్డీ, కాలం-దూరం, కాలం-పని, పడవలు-ప్రవాహాలు, రైళ్లు, సరాసరి, వ్యాపార భాగస్వామ్యం- ఇలా ప్రతి అంశం నుంచి ఒక ప్రశ్న వస్తుంది. సమాధానం త్వరగా గుర్తించడానికి లాజిక్, షార్ట్ కట్స్ ఉపయోగించాలి. వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేస్తే జవాబులు త్వరగా గుర్తించే నైపుణ్యం సొంతమవుతుంది.

ఇంగ్లిష్ లాంగ్వేజ్: వ్యాకరణంపై అవగాహన పెంచుకోవాలి. వేగంగా చదివి, సమాచారాన్ని సంగ్రహించే నైపుణ్యాలు పెంపొందించుకుంటే కాంప్రహెన్షన్‌లో ఎక్కువ మార్కులు పొందవచ్చు. ఆంగ్ల దినపత్రికలు చదవడం, వార్తలు వినడం ద్వారా భాషపై పట్టు పెంచుకోవడానికి ప్రయత్నించాలి. కాంప్రహెన్షన్, క్లోజ్ టెస్టు, జంబుల్డ్ సెంటెన్స్, సెంటెన్స్ ఇంప్రూవ్‌మెంట్/కరెక్షన్, వ్యాకరణాంశాలు, వర్డ్ సబ్‌స్టిట్యూషన్, ఇడియమ్స్ అండ్ ఫ్రేజెస్, సినానిమ్స్-యాంటనిమ్స్, వాయిస్, డైరెక్ట్, ఇండైరెక్ట్ స్పీచ్‌ల్లో ప్రశ్నలు అడుగుతారు. ఇంటర్మీడియట్, డిగ్రీ ఇంగ్లిష్‌లోని వ్యాకరణాంశాలు బాగా చదివితే ప్రయోజనం.

సన్నద్ధతకు మెలకువలు

1. పరీక్షకు సుమారు 30 రోజుల వ్యవధే ఉంది. ఈ తక్కువ సమయం ఇప్పటికే బ్యాంకు పరీక్షలకు సన్నద్ధమవుతున్నవారికి మంచి అవకాశం. కొత్తవారు బాగా శ్రమిస్తేనే రాణించగలరు.
2. పరీక్షలో ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్ విభాగాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
3. విభాగాల వారీ ఉన్న అంశాలను 20 రోజుల్లో పూర్తిచేసుకోవాలి. వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధించాలి.
4. చివరి పది రోజులూ మాక్ టెస్టులు రాయటానికి కేటాయించాలి.
5. మాక్ టెస్టులను ఒకవైపు రాస్తూనే ఐబీపీఎస్, ఎస్‌బీఐ పీవో, పీజీ డిప్లొమా ఎంట్రీ పాత ప్రశ్నపత్రాలను బాగా సాధన చేయాలి.
6. ప్రతి ప్రశ్నకూ కేవలం 36 సెకన్ల వ్యవధే ఉంటుంది. రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లకు ఈ సమయం సరిపోదు. అందువల్ల ఇంగ్లిష్, జనరల్ అవేర్‌నెస్ విభాగాలను వీలైనంత తక్కువ వ్యవధిలో పూర్తిచేసి, అక్కడ ఆదా చేసుకున్న సమయాన్ని ఈ విభాగాలకు కేటాయించగలిగితేనే ఎక్కువ ప్రశ్నలకు జవాబులు గుర్తించగలరు.

ఎలిమినేషన్ టెక్నిక్

పరీక్షలో ఎలిమినేషన్ టెక్నిక్‌ను ప్రభావవంతంగా అమలు చేయగలగాలి. ఎన్ని ప్రశ్నలకు సమాధానం గుర్తించామనేదానికంటే ఎన్ని సరైన సమాధానాలు రాశామన్నదే కీలకం. ఎందుకంటే ఎక్కువ ప్రశ్నలు, తక్కువ సమయమే ఉండే ఆబ్జెక్టివ్ పరీక్షల్లో జవాబులు గుర్తించిన ప్రశ్నల పరిమాణం కంటే కచ్చితత్వానికే అధిక ప్రాధాన్యం.

రుణాత్మక మార్కుల కారణంగా పోటీలో నష్టపడిపోవచ్చు. ఉదాహరణకు ఈ పరీక్షలో ఒక అభ్యర్థి 140 ప్రశ్నలకు సమాధానం గుర్తించారు అనుకుందాం. వీటిలో సరైనవి వంద. సరికానివి 40 ఉంటే.. ప్రతి సరైన జవాబుకీ ఒక మార్కు ఇస్తారు, తప్పు సమాధానికి పావు మార్కు తగ్గిస్తారు కాబట్టి అతను పొందే మార్కులు 90 మాత్రమే. మరో అభ్యర్థి 120 ప్రశ్నలకే సమాధానం గుర్తించినప్పటికీ. వాటిలో సరైనవి వంద. సరికానివి 20 ఉంటే అతను పొందే మార్కులు 95. అందువల్ల నెగెటివ్ మార్కులు ఉండే ఆబ్జెక్టివ్ ప్రశ్నలకు సమాధానం ఇచ్చేముందు కచ్చితత్వానికి ప్రాధాన్యమివ్వాలి.

ఎలిమినేషన్‌లో భాగంగా.. తక్కువ వ్యవధిలో సమాధానం ఇవ్వగలిగేవే ముందుగా ప్రయత్నించాలి. ఆ తర్వాత కాస్త సమయం తీసుకున్నప్పటికీ కచ్చితంగా జవాబు గుర్తించగలిగేవాటి సంగతి చూడాలి. జవాబు గుర్తించడమెలాగో తెలిసినప్పటికీ ఎక్కువ సమయం తీసుకునేవాటి సంగతి చివరలో చూడాలి. అసలేమాత్రం తెలియనివాటిని అలాగే వదిలేయాలి. లాటరీ పద్ధతితో ఉపయోగం లేకపోగా, నష్టమే ఎక్కువని గుర్తించాలి. అంతే కాకుండా కొన్ని పరీక్షల్లో ఇద్దరు అభ్యర్థులకు సమాన మార్కులు వచ్చిన సందర్భంలో.. తక్కువ ప్రశ్నలకు తప్పు సమాధానం ఇచ్చినవారిదే పైచేయి అవుతుంది.

ముఖ్య సమాచారం

ఖాళీలు: 600. విభాగాల వారీ అన్ రిజర్వ్‌డ్ 243, ఓబీసీ 162, ఎస్సీ 90, ఎస్టీ 45, ఈడబ్ల్యూఎస్ 60 ఉన్నాయి.
విద్యార్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత.
వయసు: ఆగస్టు 31, 2023 నాటికి 20- 25 ఏళ్ల లోపు ఉండాలి. అంటే ఆగస్టు 31, 1998 - ఆగస్టు 31, 2003 మధ్య జన్మించినవారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.
ఆన్‌లైన్ పరీక్ష తేదీ: అక్టోబరు 20
తెలుగు రాష్ట్రాల్లో ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాలు:
ఏపీలో.. చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం.
తెలంగాణలో.. హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
దరఖాస్తు ఫీజు: ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.200. మిగిలిన అందరికీ రూ.1000
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 30
వెబ్‌సైట్: https://www.idbibank.in/

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

సీసీఆర్‌యూఎం-న్యూదిల్లీలో ..

భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రిసెర్చ్ ఇన్ యునాని మెడిసిన్ (సీసీఆర్‌యూఎం) 74 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: రిసెర్చ్ ఆఫీసర్, ఇన్వెస్టిగేటర్, సీనియర్ ప్రొడక్షన్ అసిస్టెంట్, హిందీ అసిస్టెంట్ తదితరాలు.
విభాగాలు: ప్రొడక్షన్ అండ్ మార్కెటింగ్, స్టాటిస్టిక్స్.
అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో డిగ్రీ/ డిప్లొమా/ మాస్టర్స్ డిగ్రీ/ ఎండీ/ పీజీ డిగ్రీ.
వయసు: 30-40 ఏళ్ల ఉండాలి.
ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
చిరునామా: అడ్మిన్ ఆఫీసర్, సీసీఆర్‌యూఎం, జవహర్‌లాల్ నెహ్రూ ఆయుష్ అనుసంధాన్ భవన్, 61-65 ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, డీ బ్లాక్ ఎదురుగా, జనక్‌పురి, న్యూదిల్లీ-110058.
దరఖాస్తుకు చివరి తేదీ: ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఉద్యోగ ప్రకటన వెలువడిన 30 రోజుల్లోపు.
వెబ్‌సైట్: https://ccrum.res.in/UserView/index?mid=1752

పోస్టులు 74

తెలంగాణ వెటర్నరీ వర్సిటీలో ఫ్యాకల్టీ

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని పీవీ నరసింహారావు తెలంగాణ స్టేట్ వెటర్నరీ యూనివర్సిటీ.. 84 ఫ్యాకల్టీ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. అసిస్టెంట్ ప్రొఫెసర్ (వెటర్నరీ సైన్స్ ఫ్యాకల్టీ): 56
2. అసోసియేట్ ప్రొఫెసర్ (వెటర్నరీ సైన్స్ ఫ్యాకల్టీ): 28
విభాగాలు: యానిమల్ జెనెటిక్స్ అండ్ బ్రీడింగ్, యానిమల్ న్యూట్రిషన్, లైవ్‌స్టాక్ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్, లైవ్‌స్టాక్ ప్రొడక్ట్స్ టెక్నాలజీ, పౌల్ట్రీ సైన్స్, వెటర్నరీ అనాటమీ, వెటర్నరీ అండ్ యానిమల్ హస్బెండరీ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్, వెటర్నరీ బయోకెమిస్ట్రీ, వెటర్నరీ గైనకాలజీ, వెటర్నరీ మెడిసిన్, వెటర్నరీ మైక్రోబయాలజీ, వెటర్నరీ పారాసైటాలజీ, వెటర్నరీ పాథాలజీ, వెటర్నరీ ఫార్మకాలజీ అండ్ టాక్సికాలజీ, వెటర్నరీ పబ్లిక్ హెల్త్ అండ్ ఎపిడెమియాలజీ, వెటర్నరీ సర్జరీ, రేడియాలజీ.
అర్హతలు: సంబంధిత విభాగంలో బ్యాచిలర్/ మాస్టర్స్ డిగ్రీతో పాటు నెట్/ స్లెట్/ సెట్ లేదా ఎంఫిల్/ పీహెచ్‌డీ.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.1,500 (ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు రూ.750).
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'రిజిస్ట్రార్, పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, రాజేంద్రనగర్, హైదరాబాద్' చిరునామాకు వ్యక్తిగతంగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 30.09.2023.
వెబ్‌సైట్: https://tsvu.nic.in/home.aspx

పోస్టులు 84

గోవా షిప్‌యార్డ్‌లో ఉద్యోగాలు

గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ 11 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: చీఫ్ జనరల్ మేనేజర్, అడిషనల్ జనరల్ మేనేజర్, సీనియర్ మేనేజర్, మేనేజర్ తదితరాలు.
విభాగాలు: హెచ్‌ఆర్, అడ్మిన్, మెకానికల్, టెక్నికల్
అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో బీటెక్/ బీఈ/ ఎంబీఏ/ ఎంఎస్‌డబ్ల్యూ/ పీజీ డిగ్రీ/ పీజీ డిప్లొమా.
వయసు: 39-54 ఏళ్ల ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 17.10.2023.
వెబ్‌సైట్: https://goashipyard.in/notice-board/careers/advertisement/

పోస్టులు 11

ఎయిమ్స్-రాయ్‌పుర్‌లో సీనియర్ రెసిడెంట్లు

రాయ్‌పుర్‌లోని ఎయిమ్స్ 98 సీనియర్ రెసిడెంట్ల పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: విభాగాలు: అనాటమీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ, నెఫ్రాలజీ, న్యూక్లియర్ మెడిసిన్, పిడియాట్రిక్స్, మైక్రోబయాలజీ తదితరాలు.
అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ/ ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ/ పీజీ డిప్లొమా.
వయసు: 45 ఏళ్ల ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.1000.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 29.09.2023
వెబ్‌సైట్: https://www.aiimsraipur.edu.in/user/vacancies.php

పోస్టులు 98

ముంబయి సెంట్రల్ రైల్వేలో..

ముంబయిలోని సెంట్రల్ రైల్వే.. రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో 62 స్పోర్ట్స్ కోటా పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్‌బాల్, బాడీబిల్డింగ్, సైక్లింగ్, హాకీ, ఖో-ఖో, పవర్‌లిఫ్టింగ్, స్విమ్మింగ్, వాటర్‌పోల్, అథ్లెటిక్స్ తదితరాలు.
అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో 10వ తరగతి/ ఐటీఐ/ 12వ తరగతి/ గ్రాడ్యుయేషన్.
వయసు: 18-25 ఏళ్ల ఉండాలి.
ఎంపిక: ట్రయల్స్, ఇతర నిబంధనల ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 17.10.2023
వెబ్‌సైట్: https://www.rrccr.com/Home/Home

పోస్టులు 62

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలున్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.
చదువు
మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ - 501 512 edc@eenadu.in

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

ఆర్కిటెక్చర్ (ఫుల్‌టైమ్)

సంస్థ: ఎస్‌యూఏడీ
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 27
అర్హతలు: అడోబ్ ఫొటోషాప్, ఆటోక్యాడ్, ఆటో డెస్క్ రెవిట్, గూగుల్ స్కెచప్ నైపుణ్యాలు
internshala.com/i/5bb2cc

సైకాలజీ

సంస్థ: హ్యాపీమైండ్
స్టైపెండ్: నెలకు రూ.1,000-3,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 27
అర్హతలు: సైకాలజీ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/1b7acb

టాలెంట్ ఎక్విజిషన్

సంస్థ: టాప్‌హైర్
స్టైపెండ్: నెలకు రూ.5,000-15,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 28
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/09e881

సేల్స్

సంస్థ: అవేకెన్ లైఫ్
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 27
అర్హతలు: ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఆఫీస్
internshala.com/i/889ed0

హైదరాబాద్‌లో

సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: ఎర్లీబ్లాక్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 28
అర్హతలు: కేన్వా, డిజిటల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/5a8fbf

తక్కువ ఖర్చుతో ఫ్యాషన్ డిజైనింగ్..

ఇంటర్మీడియట్ (ఎంపీసీ) చదువుతున్నాను. ఫ్యాషన్ డిజైనింగ్ చేయాలనుంది. కానీ ఖర్చవుతుందని విన్నాను. దీనికి ప్రత్యామ్నాయంగా ఏమైనా కోర్సు చదివి.. ఫ్యాషన్ డిజైనర్‌గా స్థిరపడొచ్చా? - లహరి

మీకు ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో ఆసక్తి ఉంటే ఫ్యాషన్‌కి సంబంధించిన సబ్జెక్టుల్లోనే డిగ్రీ చేసే ప్రయత్నం చేయండి. ఫీజు కట్టడం ఇబ్బందయితే బ్యాంకులో విద్యారుణం తీసుకొనే ప్రయత్నం చేయండి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫీజు తక్కువ. అందుకని ప్రవేశ పరీక్షల్లో మెరుగైన మార్కులు పొంది ప్రభుత్వ కళాశాలల్లో సీటు తెచ్చుకొని, మెరిట్ స్కాలర్‌షిప్ కోసం ప్రయత్నం చేయండి. ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో స్థిరపడాలనుకొంటే ఫ్యాషన్ డిజైన్, లెదర్ డిజైన్, యాక్సెసరీ డిజైన్, టెక్స్‌టైల్ డిజైన్, నిట్ వేర్ డిజైన్, ఫ్యాషన్ కమ్యూనికేషన్, అపారెల్ ప్రొడక్షన్ లాంటి స్పెషలైజేషన్లతో బీ డిజైన్/బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ లాంటి కోర్సులు చేయవచ్చు. వీటితో పాటు బీఎస్సీలో ఫ్యాషన్ డిజైన్, ఫ్యాషన్ మర్చెండైజింగ్ లాంటి కోర్సులూ చేయవచ్చు. మీకు ఆసక్తి ఉంటే.. ఫ్యాషన్ స్టైలింగ్, ప్యాటర్న్ మేకింగ్, టెక్స్‌టైల్స్ ఫర్ ఇంటీరియర్స్ అండ్ ఫ్యాషన్, గార్మెంట్ కన్‌స్ట్రక్షన్, టైలరింగ్ అండ్ డిజైనింగ్ లాంటివాటిలో తక్కువ ఖర్చుతో సర్టిఫికెట్/ డిప్లొమా కోర్సులు కూడా చేసే అవకాశం ఉంది. ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో రాణించాలంటే సర్టిఫికెట్ మాత్రమే ఉంటే సరిపోదు. సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మకత, కమ్యూనికేషన్ స్కిల్స్, నలుగురితో కలిసి పనిచేయగల సామర్థ్యం కూడా చాలా అవసరం.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

మిమ్మల్ని మీరు తక్కువ చేసుకుంటున్నారా?

ప్రవేశ పరీక్ష రాశారు. కానీ తక్కువ మార్కులు రావడంతో అంచనాలన్నీ ఒక్కసారిగా తలకిందులయ్యాయి. కోరుకున్న ప్రముఖ కళాశాలలో సీటు సంపాదించలేకపోయారు. అయిష్టంగానే ఓ చిన్న కాలేజీలో చేరాల్సివచ్చింది. దీంతో ఇక ఎందుకూ పనికిరామనే నిర్ణయానికి వచ్చేసి... మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోవడం మొదలుపెట్టారు. ఇది ఎంత వరకూ సమంజసమో ఆలోచించారా?

వాస్తవాలు ఎప్పుడూ ఊహలూ, అంచనాలకు భిన్నంగానే ఉంటాయి. నిజానికి ఏం జరిగింది అనేదాని కంటే.. దానికి మీ ప్రతిస్పందన ఎలా ఉన్నదనేదే ముఖ్యం. ఒక్కసారి వ్యతిరేక ఫలితాలు రాగానే.. ఫలితాలు ఎప్పుడూ ఇలాగే ఉంటాయని ప్రతికూలంగా ఆలోచించడం సరికాదు.

ఒక్కోసారి మీ శక్తిసామర్థ్యాలను అంచనా వేయడంలోనూ పొరపాటు జరగొచ్చు. దాంతో అనుకున్న విధంగా ఫలితాలూ రాకపోవచ్చు. వెంటనే ప్రతిసారీ అలాగే జరుగుతుందనే నిర్ణయానికి వచ్చేయకూడదు.

మీ గురించి మీకు తెలిసినంతగా ఇంకెవరికీ తెలిసే అవకాశం లేదు. కాబట్టి మీ బలాలూ, బలహీనతల గురించి వాస్తవికమైన అవగాహనకు రావాలి. మీ సామర్థ్యాన్ని అతిగా ఊహించుకోవటమో, మరీ తక్కువగా అంచనా వేసుకోవటమో సరికాదు.

ఏయే సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో తెలుసుకుంటే.. వాటి మీద పట్టు సాధించడానికి మరింతగా కృషిచేయాలి. అందుకోసం వాటి మీద ఎక్కువ సమయాన్నీ కేటాయించాలి.

మీకు అంతగా ఆసక్తిలేని సబ్జెక్టులు ఒక పట్టాన అర్థంకావడం లేదనుకుందాం. అప్పుడు వాటిని ఇష్టంగా చదివే స్నేహితుల సహాయం తీసుకోవచ్చు. ఆయా అంశాలను ఒకసారి అర్థమయ్యేలా వివరించమని అడగొచ్చు. కొందరు విద్యార్థులు తరగతిలో అందరిముందూ లెక్చరర్లను సందేహాలు అడగడానికి సంకోచిస్తారు. ఇలాంటివాళ్లు సీనియర్లు, స్నేహితుల సహకారం తీసుకోవచ్చు.

మీకు బాగా ఆసక్తి ఉన్న సబ్జెక్టులకు తక్కువ సమయం కేటాయించినా వాటిలో మంచి మార్కులు ఎటూ వచ్చేస్తాయి. అలా మిగిలిన సమయాన్ని క్లిష్టంగా ఉండే సబ్జెక్టులకు కేటాయించొచ్చు.

ప్రయత్నాలే గెలిపిస్తాయి...

- జరిగినదాన్ని ఎలాగూ మార్చలేరు. దాన్నే తలుచుకుంటూ బాధపడుతూ కూర్చుంటే.. ప్రస్తుతం మీ చేతుల్లో ఉన్న విల